Total No. of Printed Pages : 8

# TELUGU
## (First Language)

సమయం : 3 గంటలు 15 నిమిషాలు | గరిష్ఠ మార్కులు : 100

---

సూచనలు :

1) ప్రశ్న పత్రంలో మూడు విభాగాలు ఉంటాయి.
2) ప్రశ్న పత్రం చదువుకోవడానికి 15 ని॥లు, జవాబులు రాయడానికి 3 గం॥లు సమయం ఉంటుంది.
3) ప్రశ్నలన్నింటికి సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి.
4) సమాధానాలు స్పష్టంగా, గుండ్రంగా రాయాలి.

### విభాగము – I

**I.** అవగాహన – ప్రతిస్పందన. **(32 మార్కులు)**

**1)** క్రింది పద్యాలలో ఒకదానికి ప్రతిపదార్థం రాయండి. **(1×8=8 మార్కులు)**

"మా సర్దారుఁడు తొందరన్‌బడి యసన్మార్గంబునన్ బోయె, నీ
దోసంబున్ గని నొచ్చుకోకు, నినుఁజేర్తున్ నీ గృహం బిప్పుడే,
నాసైన్యంబును దోడుగాఁ బనిచెదన్, నా తల్లిగాఁ దోడుగా
దోసిళ్ళన్ నడిపింతు ; నీ కనులయందున్ దాల్మి సారింపుమీ!"

(లేదా)

సురుచిర తారకా కుసుమ శోభి నభోంగణ భూమిఁ గాలమ
న్గురువపు సూత్రధారి జతనంబున దిక్పతి కోటి ముందటన్
సరసముగా నటింపఁగ నిశాసతికెత్తిన క్రొత్తతోపుఁ బెం
దెర యన నొప్పె సాంధ్య నవ దీధితి పశ్చిమ దిక్తటంబునన్.

https://www.apboardonline.com

(1×8=8 మార్కులు)

2) కింది పద్యాలలో ఒకదానిని పాద భంగం లేకుండా పూరించి, భావం రాయండి.

పట్టుగ నీశ్వరుండు..........................................................................

..........................................................................

..........................................................................

.......................................................................... దయాపయోనిధీ !

(లేదా)

అనవుడు నల్లనవ్వి ..........................................................................

..........................................................................

..........................................................................

.......................................................................... యభీప్సితాన్నముల్.

3) రామాయణంలోని ఒక కాండ నుండి ఇచ్చిన కింది సంఘటనలను వరుసక్రమంలో రాయండి. (8 మార్కులు)

2 అ) రామ లక్ష్మణ సహితుడయి విశ్వామిత్రుడు సిద్ధాశ్రమం చేరుకున్నాడు.

4 ఆ) దశరథుని మాటలకు విశ్వామిత్రుడు అగ్గిమీద గుగ్గిలమైనాడు.

3 ఇ) దశరథుడు ఋష్యశృంగునితో పుత్రప్రాప్తి కోసం చేయవలసిన క్రతువును గురించి అడిగాడు.

1 ఈ) దివ్య పాయసాన్ని తన భార్యలైన కౌసల్య, సుమిత్ర, కైకేయిలకు పంచాడు.



https://www.apboardonline.com

(8 మార్కులు)

4) కింది లేఖ చదివి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

విజయవాడ,
25.11.2022.

గౌరవనీయ స్త్రీ శిశు సంక్షేమ శాఖమంత్రి గారికి నమస్కారములు.

అయ్యా !

భారతీయ సంస్కృతి స్త్రీలకు ఉన్నత స్థానాన్ని ఇచ్చింది. "ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో అక్కడ సిరిసంపదలు వెంపొందుతాయి" అని పెద్దలమాట. నేటి సమాజంలో స్త్రీలు వివక్షకు, దాడులకు గురవుతున్నారు. నిర్భయ, దిశ లాంటి ఎన్ని చట్టాలున్నా ఉన్మాదుల ఆగడాలు మాత్రం ఆగడం లేదు. మీరు మంత్రిగా స్త్రీల సంక్షేమం కోసం ఎంతో శ్రమిస్తున్నారు. స్త్రీలపై జరుగుతున్న దాడులను అరికట్టడానికి చట్టాలను కఠినంగా అమలుపరిచేలా చూడవలసినదిగా అభ్యర్థిస్తున్నాము.

అభినందనములతో
ఇట్లు
అభ్యుదయ మహిళామండలి,
పడమట లంక,
విజయవాడ.

ప్రశ్నలు :

అ) ఈ లేఖ ఏ తేదీన, ఎవరికి రాయబడింది ?

ఆ) స్త్రీల రక్షణకు ఉద్దేశించబడిన చట్టాలేవి ?

ఇ) భారతీయ సంస్కృతి స్త్రీలకు ఇచ్చిన స్థానం ఎలాంటిది ?

ఈ) ఈ లేఖ ఆధారంగా ఒక ప్రశ్నను తయారుచేయండి.

## విభాగము – II

II. వ్యక్తీకరణ – సృజనాత్మకత. (36 మార్కులు)

కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో సమాధానాలు రాయండి. (3×4=12 మార్కులు)

5) "సముద్రలంఘనం" పాఠ్యభాగ కవి గురించి రాయండి.

6) "జానపదుని జాబు" పాఠ్యభాగ నేపథ్యాన్ని వివరించండి.

7) "మారీచుడు" పాత్ర స్వభావాన్ని రాయండి.

https://www.apboardonline.com

(3×8=24 మార్కు

కింది ప్రశ్నలకు 8 నుంచి 10 వాక్యాలలో జవాబులు రాయండి.

8) వృద్ధుడు మరియు ప్రయోజకుడైన యువకుని మధ్య ఉన్న సంబంధాన్ని, అనురాగాన్ని మీ సొంతమాటల్లో రాయండి.

(లేదా)

చరిత్ర నిర్మాతలుగా స్త్రీలు ప్రధానంగా ఉన్నారనే భావన సంపాదకులకు కలగడానికి గల కారణాలను "మా ప్రయత్నం" పాఠం ఆధారంగా వివరించండి.

9) సీతాపహరణం గురించి రాయండి.

(లేదా)

వాలి సుగ్రీవుల మధ్య విరోధానికి గల కారణాన్ని వివరించండి.

10) చూడాకర్ణుడు-వీణాకర్ణుడు మధ్య జరిగిన మాటలను సంభాషణ రూపంలో రాయండి.

(లేదా)

విద్వాన్ విశ్వం గారి కవిత్వాన్ని ప్రశంసిస్తూ మీ మిత్రునికి లేఖ రాయండి.

విభాగము – III

II. భాషాంశాలు. (32 మార్కు

11) చందన ముఖం చంద్ర బింబము వలే అందంగా ఉంది. (2 మార్కు

(ఈ వాక్యంలోని అలంకారాన్ని గుర్తించి రాయండి)

12) కింది పద్యానికి గురు లఘువులు గుర్తించి, గణ విభజన చేసి, పద్యం పేరు రాయండి. (2 మారు

తన చూపంబుధి మీద జాచి శ్రవణ ద్వంద్వంబు రిక్కించి పం.

https://www.apboardonline.com

కింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి. (4×2=8 మార్కులు)

13) అ) విద్యార్థులంతా పరీక్షలకు ఆయత్తం అవుతున్నారు. (2 మార్కులు)

(గీత గీసిన పదానికి అర్థం రాయండి)

ఆ) ఉత్తములు ధనిక పేద భేదాలు చూపరు.

(గీత గీసిన పదానికి సరైన అర్థాన్ని గుర్తించి విడిగా రాయండి)

అ) మిత్రులు ఆ) బంధువులు

ఇ) గొప్పవారు ఈ) వారసులు

14) అ) నేడు స్త్రీలు అన్ని రంగాలలో తమ ప్రతిభను చాటుతున్నారు. (2 మార్కులు)

(గీత గీసిన పదానికి పర్యాయపదాలు రాయండి) https://www.apboardonline.com

ఆ) పున్నమి చంద్రుని రాకతో వెన్నెల అంతటా వ్యాపించింది.

(గీత గీసిన పదానికి సరైన పర్యాయ పదాలను గుర్తించి విడిగా రాయండి)

అ) రేయి, నిశి ఆ) చీకటి, అంధకారం

ఇ) నింగి, మిన్ను ఈ) కౌముది, చంద్రిక

15) అ) చిత్రగ్రీవము అందమైన పక్కి (2 మార్కులు)

(గీత గీసిన పదానికి ప్రకృతి పదం రాయండి)

ఆ) చట్టము దృష్టిలో అందరూ సమానులే.

(గీత గీసిన పదానికి సరైన ప్రకృతి పదాన్ని గుర్తించి విడిగా రాయండి)

అ) రాష్ట్రము ఆ) పట్నము

ఇ) శాస్త్రము ఈ) రాట్నము



https://www.apboardonline.com

(2 మార్కులు)

16) అ) ప్రతి ఒక్కరు ధర్మమును ఆచరించాలి.

(గీత గీసిన పదానికి సరైన వికృతి పదాన్ని రాయండి)

ఆ) మంచి గుణములు మనిషికి చక్కని ఆభరణాలు.

(గీత గీసిన పదానికి సరైన వికృతి పదాన్ని గుర్తించి విడిగా రాయండి)

అ) గొనము     ఆ) రణము

ఇ) కణము     ఈ) జనము

(6×1=6 మార్కులు)

కింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి.

(1 మార్కు)

17) మేమంతా విహార యాత్రకు వెళ్ళాము.

(గీత గీసిన పదాన్ని విడదీయండి)

18) మహా + ఉపకారం – ఈ సంధి పదాలను కలిపి రాయండి. (1 మార్కు)

19) కాశీ క్షేత్రం పుణ్యాంగనలకు నిలయం. (1 మార్కు)

20) మహాత్ములను సేవించుట ఒక మహాభాగ్యం. (1 మార్కు)

(గీత గీసిన పదానికి విగ్రహ వాక్యం రాయండి)

21) రామ లక్ష్మణులు అన్నదమ్ములు. (1 మార్కు)

(గీత గీసిన పదం ఏ సమాసమో రాయండి)

22) కింది పదాలలో ద్విగు సమాస పదాన్ని గుర్తించి విడిగా రాయండి. (1 మార్కు)

అ) వయోవృద్ధులు     ఆ) నలుదెసలు

ఇ) కూటాగ్రం     ఈ) భారతదేశం



https://www.apboardonline.com

(3×2=6 మార్కులు)

**కింది జాతీయాలకు సూచించిన విధంగా జవాబులు రాయండి.**

(2 మార్కులు)

23) మా నాన్నగారి మాట నాకు సుగ్రీవాజ్ఞ వంటిది.

(ఈ వాక్యంలోని జాతీయాన్ని గుర్తించి రాయండి)

(2 మార్కులు)

24) "ఉలుకూ పలుకూ లేక పోవడం" అనే జాతీయాన్ని ఉపయోగించి సొంత వాక్యం రాయండి.

25) "ఉన్నదంతా ఊడ్చుకుపోవటం" అనే జాతీయాన్ని ఏ సందర్భంలో/అర్థంలో ఉపయోగిస్తారో రాయండి.

(2 మార్కులు)

(8×1=8 మార్కులు)

**కింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి.**

(1 మార్కు)

26) లోభము మోహమును బుట్టించును.

(ఈ వాక్యానికి సరైన ఆధునిక వచనాన్ని గుర్తించి విడిగా రాయండి)

అ) లోభము మోహమును పుట్టించును.

ఆ) లోభము మోహాన్ని పుట్టించును.

ఇ) లోభం మోహాన్ని పుట్టిస్తుంది.

ఈ) లోభము మోహము చేత పుట్టదు.

(1 మార్కు)

27) చిత్రగ్రీవం ఆకాశానికి ఎగిరింది.

(ఈ వాక్యానికి వ్యతిరేకార్థక వాక్యం రాయండి)

(1 మార్కు)

28) కింది పదాలలో వ్యతిరేకార్థాన్నిచ్చే క్రియను గుర్తించి విడిగా రాయండి.

అ) వెళ్ళి

ఆ) వెళ్ళక

ఇ) వెళ్తూ

ఈ) వెళ్తే

https://www.apboardonline.com

(1 మార్కు)

29) శ్రీనాథుడు కాశీఖండం రాశాడు.

(ఈ కర్తరి వాక్యాన్ని కర్మణి వాక్యంగా మార్చి రాయండి)

(1 మార్కు)

30) జానపదుడు జాబు చదివాడు.

(ఈ కర్తరి వాక్యాన్ని కర్మణి వాక్యంగా మారిస్తే ఇలా ఉంటుంది)

జానపదుని చేత జాబు ..........................................

(ఖాళీని పూరించి వాక్యం విడిగా రాయండి)

(1 మార్కు)

31) నేను తప్పక వస్తాను.

(ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో రాయండి)

(1 మార్కు)

32) మీరెక్కడికి వెళ్తున్నారు ?

(ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో రాయండి)

(1 మార్కు)

33) దయచేసి నన్ను కాపాడండి.

(ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో గుర్తించి విడిగా రాయండి)

అ) ఆశ్చర్యార్థకం ఆ) సామర్థ్యార్థకం

ఇ) ప్రార్థనార్థకం ఈ) విధ్యర్థకం

**https://www.apboardonline.com**
**Whatsapp @ 9300930012**
**Send your old paper & get 10/-**
**अपने पुराने पेपर्स भेजे और 10 रुपये पायें,**
**Paytm or Google Pay से**

https://www.apboardonline.com